www.prajapaksham.in
# ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
సోమవారం | 27 | జనవరి | 2025 పేజీలు 8

## రైతాంగం పట్ల మోడీ వివక్ష



-గిట్టుబాటు ధర కల్పించాలి
-నూతన సాగు చట్టాలను ఉపసంహరించుకోవాలి
-రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు బాగం
-ఎస్‌కెఎం ఆధ్వర్యంలో ర్యాలీ

8 లో

# రెపరెపలాడిన మువ్వన్నెల జెండా





### సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పాలన
-ఉచిత బస్సు సౌకర్యంతో మహిళలకు లబ్ది
-ఉగాది నాటికి మంచుకొండ ఎత్తిపోతల పూర్తి
-మహిళా ఆర్థికాభివృద్ధికి ప్రత్యేక చర్యలు

**ప్రజాపక్షం/ఖమ్మం :** జిల్లా ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా సేవలు అందిస్తూ పాలన సాగిస్తున్నామని ఖమ్మంజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, నూతన రేషన్‌కార్డులు వంటి నాలుగు ప్రజా ఉపయోగకరమైన కార్యక్రమాలను గణతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి పథకం చివరి లబ్దిదారుని వరకు చేరేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు. 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా పరేడ్ మైదానంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ నెల మొదటి వారంలో చరిత్రలో ఎన్నడులేనివిధంగా భారీ వరదలు వచ్చాయని

మిగతా 2లో..





### నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి
- ప్రగతి మైదానంలో ఘనంగా గణతంత్ర వేడుకలు
- కలెక్టర్ జితేష్ వి పాటిల్
- నాలుగు సంక్షేమ పథకాలకు శ్రీకారం

**ప్రజాపక్షం/భద్రాచలం :** నిరు పేదలకు సంక్షేమ పథకాలు అందించేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రగతిమైధానంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇల్లెందు శాసనసభ్యులు కోరం కనకయ్య, ఎస్‌పి రోహిత్ రాజ్, అదనపు కలెక్టర్ వేణుగోపాలరావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన తో పాటు వివిధ శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ జితేష్ వి పాటిల్ జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం పోలీస్ కవాతులో పాల్గొని గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో అమలవుతున్న సంక్షేమ అభివృద్ధి

మిగతా 2లో..

## ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాం

-ప్రతిహామిని నెరవేర్చుతాం
-సంపద సృష్టించి పేదలకు పంచుతాం
-ఇండ్లు లేని ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు
-ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**ప్రజాపక్షం/కొణిజర్ల :** ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటామని ఇందిరమ్మ రాజ్యంలో ప్రతిపేదవాడికి న్యాయం జరుగుతుందని కాంగ్రేస్ పార్టీ మాటలపార్టీకాదు చేతల పార్టీ అని తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధనశాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క అన్నారు. మండల పరిదిలోని చిన్నగోపతిలో ప్రజాపాలనలోని నాలుగు పథకాల ప్రారంభోత్సవం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగసభలో ఆయన మాట్లాడుతు ఎన్నికల్లో ఆరుగ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తామని ఇచ్చిన ప్రతిహామిని నెరవేర్చి పేదవాళ్లు కన్న కలలను

మిగతా 2లో..

## అభివృద్ధి.. సంక్షేమానికి పెద్దపీట

-పథకాల అమలుకు చిత్తశుద్దితో పనిచేయాలి
-ఉన్నోళ్లకు ఇవ్వద్దు.. లేనోళ్లకు ఆపొద్దు
-ఉగాది నాటికి మంచుకొండ ఎత్తిపోతల పథకం పూర్తి
-పథకాల ప్రారంభోత్సవంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా ఏర్పడిన ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తూ పాలన సాగిస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఆదివారం ఖమ్మం నియోజక వర్గ పరిధిలోని రఘునాథపాలెం మండలంలోని మల్లేపల్లి గ్రామంలో నాలుగు పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ

మిగతా 2లో..

## ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తాం

-రూ. 21వేల కోట్లతో రైతులకు రుణమాఫీ
-నూతన పథకాల ప్రారంభోత్సవంలో మంత్రి కోమటి రెడ్డి



**ప్రజాపక్షం/ఖమ్మం/ముదిగొండ :** ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని క్రమపద్దతిలో అమలు చేస్తామని రాష్ట్ర రోడ్డు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రివర్యులు, ఉమ్మడి ఖమ్మంజిల్లా ఇంచార్జి మంత్రివర్యులు కోమటి రెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ఆదివారం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముదిగొండ మండలం ఖానాపూర్ గ్రామంలో నిర్వహించిన నూతన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డా॥ పి. శ్రీజ, సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట లతో కలిసి పాల్గొన్నారు. గ్రామంలోని వివిధ పథకాల లబ్దిదారులతో

మిగతా 2లో..

# రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

(మొదటిపేజీ తరువాయి)
క్లిష్ట పరిస్థితిలోనూ సమర్ధవంతంగా చిత్త శుద్ధితో సేవలు అందించి యథాతథ స్థితిని పునరుద్ధరించడంలో సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. స్వచ్ఛంద సంస్థలు, అధికార యంత్రాంగం విశేష కృషి చేసిందని ఆయన తెలిపారు. మున్నేరుకు వరదలు వచ్చినా నష్టం వాటిల్లకుండా ఇరువైపులా కాంక్రీట్ గోడలను 17 కిలో మీటర్ల మేర నిర్మించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. జిల్లాలో 1,31,723 మంది రైతులకు గాను రూ. 908.76 కోట్ల రుణమాఫీని అందించడం జరిగిందని ఆయన తెలిపారు. జిల్లాలో 42.461 మంది రైతుల నుంచి 24.41 వేల క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఇందుకు గాను రైతులకు రూ.122.5 కోట్ల బోనస్ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ప్రతి రోజు 69వేల మంది మహిళలు ఉచిత బస్సును వినియోగించుకుంటున్నారని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. గృహ జ్యోతి పథకం క్రింద 57.995 వేల ఇండ్లకు గృహలక్ష్మి ద్వారా ఉచిత విద్యుత్‌ను అందించడం జరుగుతుందన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకంలో భాగంగా పాలేరు లింక్ కాలువ ద్వారా వైరా, లంకాసాగర్ ప్రాజెక్టులకు, ఇతర చిన్ననీటి వనరులకు సాగునీటిని అందించేందుకు 15 పనులు పూర్తి కాగా మరికొన్ని పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. రఘునాథపాలెం మండలం మంచుకొండ ఎత్తి పోతల పథకం పనులు ఉగాది నాటికి పూర్తి చేసి భూములకు సాగునీటిని అందించడం జరుగుతుందన్నారు. మహిళల ఆర్థిక స్వాలంభన లక్ష్యంలో భాగంగా స్త్రీ టీ స్టాల్స్, పశువుల యూనిట్లు, కోళ్ల పరిశ్రమ, అమ్మ క్యాంటీన్లు ఏర్పాటు చేయడం జరిగిందని మధిరలో ఇందిరమ్మ డెయిరీని ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని ఇందులో భాగంగా యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం ప్రారంభించడం జరిగిందన్నారు. 520 మంది టీచర్లను నూతనంగా నియమించడం జరిగిందని, పలు కళాశాలలు, పాఠశాలల్లో నూతన నిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు. ధరణి పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న 70వేల దరఖాస్తుల్లో 60వేల దరఖాస్తులను పూర్తి చేయడం జరిగిందన్నారు. యువత ఆర్థికంగా ఎదిగేందుకు అన్ని విధాలా తోడ్పాటునందిస్తున్నామన్నారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన కళా ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు వివిధ రకాల సంస్థల నుంచి విశిష్ట సేవలు అందించిన వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. స్టాల్స్‌ను పరిశీలించి స్వాతంత్ర్య సమరయోధులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో సిపి సునీల్ దత్, గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ శ్రీజ, కమిషనర్ అభిషేక్ అగస్త్య, డిఎఫ్‌వో సిద్ధార్థ్ విక్రం సింగ్, పలువురు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



(మొదటిపేజీ తరువాయి)
కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని వివరించారు. డా. బిఆర్ అంబేద్కర్ నేతృత్వంలో 1950 జనవరి 26న రూపొందించిన రాజ్యాంగం అమల్లోనికి రావడంతో గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని, మనమంతా ప్రజా సేవకులుగా ప్రజా సంక్షేమమే లక్ష్యంగా అంతా ముందుకుసాగాలన్నారు.

**నాలుగు సంక్షేమ పథకాలు...**

పేదలకు మేలు చేయాలని సంకల్పంతో ప్రభుత్వం జనవరి 26 నుండి నాలుగు సంక్షేమ పథకాలను అమలు చేసేందుకు శ్రీకారం చుట్టిందని అన్నారు. రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయభరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలు నిజమైన అర్హుల దరికి చేరేందుకు అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. ఇప్పటికే మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలు ఉచిత బస్సు ప్రయాణాలను సాగుతున్నాయని, రాజీవ్ ఆరోగ్య శ్రీలో భాగంగా కార్పొరేట్ వైద్య సేవలు అందిస్తున్నారని, రైతును రాజు చేయాలని సంకల్పంతో దేశ చరిత్రలోనే తొలిసారిగా ప్రతీ రైతుకు రూ.2 లక్షల రుపాయల రుణమాఫీ చేశారని, దీని వల్ల 61070 మంది రైతులకు రూ.437 కోట్ల 94 లక్షల రుణమాఫీ అయ్యిందని తెలిపారు. అదే విధంగా రైతుబీమా కూడా అందుతోందని తెలిపారు. జిల్లాలోని అన్ని వర్గాలు ప్రజలు, విద్యార్ధులకు ప్రభుత్వం మేలు చేసే పథకాలు అమలు చేస్తోందని చెప్పారు. అనంతరం ఉత్తమ సేవలకు గానూ ప్రభుత్వ అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందించారు. గణతంత్ర వేడుకల్లో భాగంగా విద్యార్థినీ విద్యార్థులచే ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి నృత్యాలు అహుతులను ఆకట్టుకున్నాయి.

## అభివృద్ధి.. సంక్షేమానికి పెద్దపీట

(మొదటిపేజీ తరువాయి)
ఇండ్లు, నూతన రేషన్‌కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో పాలన సాగిస్తున్నామని మంత్రి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటికి ఖజానా ఖాళీ అయిన ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మహిళలకు ఇచ్చిన హామీ మేరకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, రూ. 500 గ్యాస్ సిలెండర్ పథకాన్ని అమలు చేస్తున్నామని ఆయన తెలిపారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా నాలుగు నూతన పథకాలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. సాగు చేసే ప్రతి రైతుకు రైతు భరోసా, భూమిలేని వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇండ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్‌కార్డుల జారీకి శ్రీకారం చుట్టి ప్రతి మండలంలో ఒక గ్రామంలో పూర్తి స్థాయిలో అమలు చేస్తున్నామని ఆయన తెలిపారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. రైతుల సంక్షేమం కోసం ఇప్పటి వరకు రూ.40వేల కోట్ల ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రూపాయల రుణమాఫీ కోసం రూ. 21వేల కోట్లు, రైతు భరోసా క్రింద రూ. 7,600 కోట్లు, రైతు బీమా కోసం రూ.3వేల కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. పంటలు నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు పంటల బీమా పరిహారాన్ని కూడా ప్రభుత్వమే కట్టేందుకు కృషి చేస్తుందన్నారు. రఘునాథపాలెం మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. రఘునాథపాలెం మండలానికి సాగునీటిని అందించేందుకు రూ. 66 కోట్లతో మంచుకొండ ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేశామని ఉగాది నాటికి పూర్తి చేసి సాగునీటిని అందిస్తామని తెలిపారు. ప్రభుత్వ పథకాల అమలుకు అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని మంత్రి తెలిపారు. ఉన్న వారికి ఇవ్వకుండా లేని వారికి ఆపకుండా ప్రభుత్వ పథకాలను అమలు చేయాలని మంత్రి తెలిపారు. కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయానికి పెద్దపీట వేస్తుందని తెలిపారు. ప్రభుత్వ పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ది చేకూరుస్తామని తెలిపారు. గ్రామసభల్లో ప్రదర్శించిన జాబితా ప్రాథమిక జాబితా మాత్రమేనన్నారు. గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారికి లబ్ది చేకూరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ డా॥ పి. శ్రీజ, జెడ్పిసిఈవో దీక్షారైనా, డిప్యూటీ సిఈవో నాగపద్మజ, మాజీ ఎంఎల్‌సి బాలసాని లక్ష్మి నారాయణ, ఏఎంసి ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ మానుకొండ రాధాకిషోర్, ఆర్డివో జి. నర్సింహారావు, డిఆర్‌డివో సన్యాసయ్య, జేడిఏ పుల్లయ్య, సొసైటీ ఛైర్మన్ తాతా రఘురాం, ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు బండి వెంకన్న, తహసీల్దార్ లూథర్ విల్సన్, ఎంపిడివో అశోక్‌కుమార్, వివిధ శాఖల అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాం

(మొదటిపేజీ తరువాయి)



సాకారం చేస్తామని ఆయన అన్నారు. రాష్ట్రంలో సంపదను సృష్టించి నిరుపేదలకు పంచడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత రాజ్యాంగాన్ని తయారుచేసుకొని నేడు అమలు చేస్తున్న పవిత్రమైన రోజు అని ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా ఉంటు ప్రపంచంతో పోటీపడేలా ఎదిగేందుకు మనరాజ్యాంగం బలమైన పునాదులమీద వేసిందని అన్నారు. ఈరోజు నాలుగు పథకాలు ప్రారంబించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ నాలుగు పథకాలకోసం సంవతసరానికి 45 వేల కోట్లు అందించడం జరుగుతుందని అన్నారు. సన్నరకం వడ్లకు రూ 500 బోనస్ ఇచ్చామని, మహిళలకు ఉచితబస్సు సౌకర్యం, రూ 500 లకే గ్యాస్ సిలిండర్, పేదలకు 200 యూనిట్ల వరకు ఉచిత కరంటు ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌కే దక్కిందని పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా స్థిరపడేందుకు మహిళాసంఘాలద్వారా రాష్ట్రవ్యాప్తంగా 1000 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్‌లు ఏర్పాటుకు ప్రణాళికలు తయారుచేశామని అన్నారు. త్వరలోనే రేషన్ కార్డు లబ్దిదారులకు ఉచితంగా సన్నరకం బియ్యం సరఫరా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మిజుమ్మల్‌ఖాన్, వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాళోత్ రాందాస్‌నాయక్, పోట్ల నాగేశ్వరరావు, వైరామున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, బొర్రా రాజశేఖర్, దొబ్బల సౌజన్య, వడ్డే నారాయణరావు, ఖమ్మం సిపి సునీల్‌దత్, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, డిఎల్‌పిఓ రాంబాబు, పలువురు ప్రజాప్రతనిధులు, నాయకులు పాల్గొన్నారు.

## లీగల్ కౌన్సిలర్ శాఖమూరి శ్రీదేవికి అవార్డు

**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** మహిళా స్త్రీ సంక్షేమ శాఖ లో పలు వివాదాల కేసులను పరిష్కరించి, కౌన్సిలింగ్ ద్వారా అనేక కుటుంబాలను కలుపుతూ సేవలు అందించిన లీగల్ కౌన్సిలర్ శాఖమూరి శ్రీదేవి ఉత్తమ అవార్డు ను అందుకున్నారు. మండలం లోని గువ్వలగూడెం కు చెందిన శ్రీదేవి న్యాయవాదిగా అనేక సేవల చేశారు. జిల్లా లోని వివిధ ప్రాంతాలకు చెందిన ఎంతో మందికి న్యాయ సేవలు అందించారు. జిల్లా శిశు సంక్షేమ శాఖ ద్వారా పలు కేసులను సత్వరమే పరిష్కారం కోసం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఉత్తమ సేవలను గుర్తించిన ప్రభుత్వం ఉత్తమ అవార్డు ను జిల్లా కలెక్టర్ ముజుమ్మిల్ఖాన్ చేతుల మీదుగా అదివారం అవార్డు ను అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ఆమె ను అభినందించారు.

## ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తాం

(మొదటిపేజీ తరువాయి) మంత్రి కోమటిరెడ్డి మాట్లాడి వారికి వచ్చే లబ్ది వివరాలను వివరించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను నెరవేర్చే దిశగా ప్రజా ప్రభుత్వం కార్యాచరణ ప్రారంభించిందన్నారు. గతంలో పేదలకు పని కల్పించేందుకు చట్టబద్ధతను కల్పిస్తూ ఉపాధి హామీ పథకాన్ని తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. అటువంటి నిరుపేద భూమిలేని లబ్ది దారులకు నేడు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద రూ. 12వేలు సంవత్సరానికి సాయం అందించేందుకు నూతన పథకాన్ని ప్రారంభిస్తున్నామన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 13 నెలల నుంచి మాత్రమే ప్రజలు కొంత మేర సంతోషంగా ఉన్నారన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రూ. 21వేల కోట్లతో 25 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేసినట్లు తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500లకు గ్యాస్ సిలెండర్, యువత కోసం ప్రభుత్వం ఖాళీల భర్తీ, నైపుణ్యతను అందించేందుకు స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు వంటి అనేక కార్యక్రమాలను అమలు చేశామన్నారు. ఉగాది నుంచి రేషన్ కార్డు లబ్దిదారులకు సన్న బియ్యం ప్రతి మనిషికి ఆరు కిలోలు ఉచితంగా సరఫరా చేస్తామన్నారు. కిరాయి ఇండ్లలో ఉంటున్న పేదల ఇబ్బందులు తొలగించేందుకు ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఐదు లక్షల సాయం అందిస్తున్నామని నాలుగు దశల్లో అందిస్తామని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుపడిన తర్వాత ఇచ్చిన హామీ మేరకు రూ. 15 వేలు పెట్టుబడి సాయం అందిస్తామన్నారు. భూమి లేని నిరుపేద కూలీలకు ఏడాదికి రూ. 12 వేల చొప్పున నేడు మొదటి విడతగా రూ. 6వేలు పంపిణీ చేస్తున్నామన్నారు. అదనపు కలెక్టర్ శ్రీజ మాట్లాడుతూ వ్యవసాయ సాగుయోగ్యమైన భూమిని గుర్తించి గ్రామంలో గ్రామసభ ద్వారా ఆమోదించుకుని 144 మందికి రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద 35 మందికి, నూతన రేషన్ కార్డులు 32 మందికి, ఇందిరమ్మ ఇండ్లు 107 మందిని అర్హులుగా ప్రాథమికంగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిపివో ఆశాలత, మండల ప్రత్యేకాధికారి, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు విజయలక్ష్మి , తహసీల్దార్ సునీత ఎలిజబెత్, ఎంపిడివో శ్రీధర్ స్వామి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఐకెపి ఎపిఎం వెంకటేశ్వర్లుకు ప్రశంసాపత్రం

**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం :** తిరుమలాయపాలెం ఐకెపి ఎపిఎం కొట్టే వెంకటేశ్వర్లు గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఖమ్మం పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో ఉత్తమ సేవ ప్రశంసాపత్రాని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఎపిఎం కొట్టే వెంకటేశ్వర్లు ఖమ్మం జిల్లా ఎర్రిపాలెం మండలంలో సుదీర్ఘ కాలం పాటు ఉత్తమ సేవలు అందించి ఇటీవల తిరుమలాయపాలెం ఎపిఎంగా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ చేతుల మీదుగా ఉత్తమ సేవా ప్రశంసా పత్రాన్ని అందుకోవటం ఎంతో సంతోషంగా ఉందని గతంలో కన్నా తిరుమలాయపాలెం మండలంలో ఇంకా ఎక్కువ ఉత్సాహంతో ప్రజలకు సేవలు అందిస్తానని ఆయన తెలిపారు. ఉత్తమ సేవా ప్రశంస పత్రాన్ని అందుకున్న ఎపిఎం కొట్టే వెంకటేశ్వర్లుకు పలువురు ప్రభుత్వ అధికారులు తోటి సిబ్బంది అభినందనలు తెలిపారు.

# పోలీసు కమిషనర్ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు



**ప్రజాపక్షం/ఖమ్మం క్రైం :** జిల్లా కేంద్రంలోని పోలీసు కమిషనర్ కార్యాలయంలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనగా నిర్వహించారు. పోలీసు కమిషనర్ సునిల్‌దత్ జాతీయజెండాను ఆవిష్కరించి వందనం చేశారు. ఈసందర్భంగా సిబ్బందినుద్దేశించి మాట్లాడుతూ రాజ్యాంగానికి అనుగుణంగా ప్రతి ఒక్కరు నడుచుకోవాలన్నారు. మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ, స్వాతంత్ర్యాల వెనుక ఎంతో మంది పోరాటయోధుల త్యాగం దాగిఉందన్నారు. వారి త్యాగాల స్ఫూర్తితో మన వంతు బాధ్యతగా దేశ సేవకోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. సిబ్బంది తమ విధులను బాధ్యతయుతంగా నిర్వహించి పోలీసు వ్యవస్థకు మరింత గుర్తింపు తేవాలన్నారు.

**శ్రీకృష్ణప్రసాద్ మెమోరియల్ పాఠశాలలో...**

అదేవిధంగా పోలీసు పెరెడ్ గ్రౌండ్ సమిపంలోని శ్రీకృష్ణ ప్రసాద్ మెమోరియల్ ఉన్నత పాఠశాలలో జాతీయ జెండాను పాఠశాల చైర్‌పర్సన్, పోలీసు కమిషనర్ సతిమణి నిష్టావర్మ జాతీయ జెండాను ఆవిష్కరించి విద్యార్థులకు స్వీట్లు పంచిపెట్టారు. రాజ్యాంగ ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు.

**సిటి ఏఆర్ హెడ్‌క్వాటర్స్... సిటిసిలో..**

పోలీసు శిక్షణకేంద్రంలో ఆడిషనల్ డిసిపి అడ్మిన్ నరేష్‌కుమార్, సిటి ఆర్మడ్ రిజర్వు హెడ్ క్వార్టర్స్‌లో జరిగిన గణతంత్ర వేడుకల్లో ఏఆర్ అడిషనల్ డిసిపి కుమారస్వామి జాతీయ జెండాలను ఆవిష్కరించారు. వేర్వేరుగా జరిగిన ఆయా కార్యక్రమాల్లో అడ్మిన్, లా అండ్ ఆర్డర్, ఏఆర్ అడిషనల్ డిసిపిలు నరేష్‌కుమార్, ప్రసాద్‌రావు, కుమారస్వామి, విజయబాబు, ట్రైని ఐపిఎస్ రుత్వక్‌సాయి, పలువురు ఏసిపిలు పాల్గొన్నారు.

# నేడు కమిషనరేట్ ఎదుట ధర్నా

**-ఏఐటియూసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు**




**ప్రజాపక్షం/బోనకల్‌:** డిసెంబర్ 29న పరీక్ష నిర్వహించిన మల్టీపర్పస్ హెల్త్ వర్కర్స్ ఫిమేల్ నోటిఫికేషన్ ఎంహెచ్‌ఎస్సార్‌బి నెం.2/2023కు అదనంగా పోస్టులు పెంచి నియామకాన్ని చేపట్టాలని, సెకండ్ ఏఎన్‌ఎంలను ఏఐటియూసీ ఆధ్వర్యంలో ఈనెల 27 కమిషనరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏఐటియూసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు పిలుపునిచ్చారు. కమిషనరేట్ ఎదుట ధర్నాను సంబంధించిన వినతిపత్రాన్ని మండల కేంద్రంలోని పిహెచ్‌సి వైద్యాధికారికి సెకండ్ ఏఎన్‌ఎంలతో కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత కొన్ని సంవత్సరాలుగా కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ పద్దతిలో పనిచేస్తున్న సెకండ్, యూపిఎస్సీ, ఆర్‌బిఎస్‌కె ఏఎన్‌ఎంలు ఎన్నో కష్టాలను ఓర్చి తక్కువ జీతాలకు పనిచేశారని అన్నారు. కరోనా సమయంలో ప్రజానీకాన్ని కాపాడానికి ప్రాణాలను ప్రణంగా పెట్టి పని చేసిన విషయాన్ని ప్రభుత్వం, ప్రజలు మరువకూడదని అన్నారు. 2008 తర్వాత 2018, 2023 సంవత్సరాలలో ఏఎన్‌ఎంల నోటిఫికేషన్ విడుదల చేశారని, మరో నోటిఫికేషన్ వచ్చే సమయానికి కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఏఎన్‌ఎంలు అనర్హతకు గురువుతారని ఆవేదదన వ్యక్తం చేశారు. కావునా ప్రభుత్వం స్పందించి 2023లో విడుదల చేసిన నోటఫికేషన్ నెం 2/2023కు అదనంగా పోస్టులను పెంచి నియామకాలు చేపట్టాలని కోరారు. వయస్సురీత్యా అర్హత లేని కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఏఎన్‌ఎంలకు రూ.10 లక్షల లైఫ్‌టైం గ్రాడ్యువిటీతోపాటు హెల్త్ మరియు లైఫ్ ఇన్సూరెన్స్‌లను ప్రభుత్వం కల్పించాలని అన్నారు. పరీక్ష రాసిన తర్వాత కూడా ఉద్యోగం రానటువంటి కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు సెకండ్ ఏఎన్‌ఎంలకు 100శాతం గ్రాస్ శాలరీని అమలుచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు యంగల ఆనందరావు, తెలంగాణ సెకండ్ ఏఎన్‌ఎంల జిల్లా అధ్యక్షురాలు తమ్మారపు జయమ్మ, బంధం సుధారాణి, బంధం కృష్ణ, తోటపల్లి విజయరత్నం, బాలభద్రపు తిరుపతమ్మ, సిపిఐ మండల నాయకులు ఆకెన పవన్, జయరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ని ఇబ్బందులున్నా సంక్షేమ పథకాలను అందిస్తాం

**ఎమ్మెల్యే రాందాస్‌నాయక్**






**ప్రజాపక్షం/వైరా:** తెలంగాణ రాష్ట్రంలో గందరగోళ పరిస్థితికి ప్రజల ఇబ్బందులకు కెసిఆర్ ప్రభుత్వం, కెసిఆర్ కుటుంబమే కారణమని వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ అన్నారు. ఆదివారం వైరా మండలం పుణ్యపురం గ్రామంలో జరిగిన నాలుగు సంక్షేమ పథకాల ప్రారంభం కార్యక్రమంలో పాల్గొన్న రాందాస్‌నాయక్ లబ్దిదారులకు రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్ళు, రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా పథకాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాందాస్‌నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పది రాష్ట్ర పది సంవత్సరాలు పరిపాలించిన కెసిఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా చేసిందని, రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న గందరగోళ పరిస్థితులకు కెసిఆర్ కుటుంబం, కెసిఆర్ పాలనే కారణమని అన్నారు. పది సంవత్సరాల పాలనలో కెసిఆర్ సక్రమంగా పింఛన్‌లు, రేషన్‌కార్డులు అందించి ఉంటే రాష్ట్రంలో ఇలాంటి పరిస్థితి ఏర్పడేది కాదని అన్నారు. కెసిఆర్ పాలన వలన రాష్ట్రంలో ఎన్ని ఇబ్బందులు ఎదురవుతున్న ఇందిరమ్మ పాలన తెలంగాణలో వచ్చిన తర్వాత ప్రతి ఇంటికి సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు వస్తున్న ఆదరణ చూసి కొంతమంది కడుపులో విషయం పెట్టుకొని సభలకు వచ్చి గోల చేస్తున్నారని ఎవరు ఎన్ని చేసినా ప్రతి పథకాన్ని ప్రజలకు అందించే తీరుతామన్నారు. ప్రజలు ఎవరు అపోహలు పోవద్దని రేషన్‌కార్డులు, ఇళ్ళు రానివారు మరల దరఖాస్తు చేసుకున్నారని, దరఖాస్తు చేసుకున్న ప్రతిఒక్కరికి అర్హులైన వారికి అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మండల అధ్యక్షుడు శీలం వెంకటనర్సిరెడ్డి, ప్రత్యేక అధికారి కస్తాల సత్యనారాయణ, తహశీల్దార్ శ్రీనివాసరావు, ఎంపిడివో సరస్వతి, ఎంపివో జ్యోత్స్న, వ్యవసాయ అధికారి మంజుఖాన్, ఇందిరమ్మ గ్రామ కమిటీ సభ్యులు, రెవెన్యూ, మండల పరిషత్, వ్యవసాయశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/ఏన్కూరుః** మండలవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కార్యాలయంలో మూడు రంగుల జెండాలతో అలంకరించారు. తహశీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో శేషగిరి రావు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై రఫి, మండల అభివృద్ధి కార్యాలయంలో ఎంపిడివో సకినాలు రమేష్, వ్యయసాయ శాఖ కార్యాలయంలో ఏవోనర్సింహారావు, మండల వనరుల కేంద్రంలో ఎంఈవో శ్రీనివాస్, సొసైటీ కార్యాలయంలో చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, కస్తూరిబా పాఠశాలలో ఎస్‌వో లావణ్య, మార్కెట్ కమిటీ కార్యాలయంలో కార్యదర్శి బజార్ జెండా ఆవిష్కరించారు. స్థానిక ఉషోదయ పాఠశాలలో అడ్మినిస్ట్రేషన్ అధికారి చింతనబోయిన నరసరావు, సాయి విద్యానికేతన్ పాఠశాలలో ఇంద్రారెడ్డి జెండాను ఆవిష్కరించారు.



# పరిశ పుల్లయ్యకు ప్రశంసా పత్రం



**ప్రజాపక్షం/ఖమ్మం :** పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్టు అధ్యక్షులు, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు పరిశ పుల్లయ్య గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. పరిశ పుల్లయ్య గడిచిన మూడేళ్లుగా ట్రస్టు పేరుతో విభిన్న రంగాల్లో సేవలు అందిస్తున్నారు. ముఖ్యంగా ఆర్థికంగా వెనకబడి ఉన్నత విద్యను అభ్యసించలేని విద్యార్థులకు ఆర్థిక సాయం అందించడంతో పాటు విద్యారంగ అభివృద్ధి లో భాగంగా పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేశారు. పరిశ పుల్లయ్యకు రిపబ్లిక్ డే సందర్భంగా ప్రశంసా పత్రం లభించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో పెన్షనర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు అర్వీణి రాజేంద్రబాబు, ప్రధాన కార్యదర్శి ఎంవి నర్సింగరావు, టి. పురుషోత్తం, జిల్లా కార్యదర్శి రాయల రవికుమార్, కనపర్తి వెంకటేశ్వర్లు, కృష్ణమూర్తి, శరత్‌బాబు, భాస్కరాచారి, పెదమాళ్ల సత్యనారాయణ, జర్నలిస్టులు ఏనుగు వెంకటేశ్వరరావు, తాళ్లూరి మురళీకృష్ణ, ప్రసాద్, ట్రస్టీలు స్వరాజ్యలక్ష్మి , లక్ష్మి రాజ్యం తదితరులు ఉన్నారు.

# న్యూవిజన్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఖమ్మం నగరంలోని న్యూవిజన్ పాఠశాలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం పాఠశాల ప్రిన్సిపాల్ ఎండి అబాద్‌అలీ ఆవిష్కరించారు. పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ సిహెచ్ కార్తీక్, డైరెక్టర్ సిహెచ్ స్ఫూర్తి, ప్రిన్సిపాల్స్ కె. మాధవి, ఎన్. శ్రీలేఖలు జాతిపిత మహాత్మ గాంధీ, రాజ్యాంగ నిర్మాత డా॥ బిఆర్ అంబేద్కర్ చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను ఉపయోగించుకుంటూ, బాధ్యతలను కూడా గుర్తెరిగి ప్రతి వారు నడుచుకోవాలని అప్పుడే దేశం ప్రగతి పథంలో పయనిస్తుందన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ సిహెచ్‌జికె ప్రసాద్, పాఠశాల ఏవో డి. వెంకటరెడ్డి, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# సర్వజ్ఞలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఖమ్మం నగరంలోని విడియోస్ కాలనీలో గల సర్వజ్ఞ పాఠశాలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పాఠశాల నిర్దేశకులు ఆర్‌వి నాగేంద్రకుమార్, నీలిమ లు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విదేశీ పాలన పూర్తిగా అంతరించి స్వదేశీయుల చేతిలోకి భారతదేశం వచ్చిన శుభ సందర్భంగా ప్రతి యేటా జనవరి 26న రిపబ్లిక్ డే పరేడ్ నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఎంతగానో ఆకట్టుకున్నాయి.

# పిజి కళాశాలలో గణతంత్ర వేడుకలు




**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** నగరంలోని కాకతీయ యూనివర్శిటి పిజి కళాశాలలో జరిగిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రిన్సిపాల్ డాక్టర్ చేకూరి రవికుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించి మహాత్మా గాంధి, అంబేద్కర్ చిత్రపటాలకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. రాజ్యాంగ రచయిత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ త్యాగాలను కొనియాడారు. రాజ్యాంగంలో పొందపరిచిన హక్కులను వినియోగించుకుంటూ దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. తొలుత ఫిజికల్ ఎడ్యుకేషన్ విద్యార్థులు కవాత్ ప్రదర్శించి జాతీయ జెండాకు గౌరవ వందని చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర వేడుకలు



**ప్రజాపక్షం/కొణిజర్ల :** ఘనతంత్ర దినోత్సవ వేడుకలు మండలంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయంపై ఇన్‌చార్జ్ తహశీల్దార్ రాము జాతీయ జెండా ఎగువేశారు. ఎంపిడీఓ కార్యాలయంపై ఎంపిడీఓ రోజారాణి జెండా ఎగువేశారు. పోలీస్ స్టేషన్, కోఆపరేటివ్ కార్యాలయం, పలు ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఘనతంత్ర దినోత్సవం గురించి వివరించారు. ఈకార్యక్రమంలో ఆర్ఐలు అశోక్, రమేష్, ఎంపిఓ రాజేశ్వరి, తహశీల్దార్ కార్యాలయం సిబ్బంది, ఎంపిడీఓ కార్యాలయం సిబ్బంది, కొణిజర్ల మాజీ జెడ్పీటిసి యర్రా బాబు, కొణిజర్ల మాజీ సర్పంచ్ గొడ్డుగొర్ల శ్రీను, టిడిపి జిల్లా నాయకులు తాతా సుధాకర్ , రేషన్ డీలర్లు దర్గయ్య, పసుమర్తి సత్యనారాయణ, మాధవరావు, పలు రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

# కాసాని మరణం కమ్యూనిస్టులకు తీరని లోటు




**-పేద ప్రజల గుండెల్లో చిరస్మరణీయం**
**-సంతాప సభలో పలువురు వక్తలు**

**ప్రజాపక్షం/సుజాతనగర్:** సుజాతనగర్ గ్రామానికి చెందిన కాసాని ఐలయ్య సిపిఎం పార్టీలో అంచలంచెలుగా రాష్ట్ర నాయకుడిగా ఎదిగారు. బడుగు, బలహీన వర్గాల పేద ప్రజల కోసం నిరంతరం పోరాటం చేస్తూ ఇళ్ల స్థలాల కోసం పోరాటాలు నిర్వహించారు. ఆయన జీవితమంతా తన స్వార్థం కోసం తన కుటుంబం కోసం ఆలోచించకుండా ఆఖరి చివరి క్షణం వరకు కూడా ప్రజల కోసం పోరాడిన గొప్ప వ్యక్తి మహానుభావుడు కాసాని ఐలయ్య శనివారం కొత్తగూడెం లోని ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం గుండెపోటుతో తుది శ్వాస విడిచారు. సుజాతనగర్ మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో వారి భౌతిక కాయాన్ని ప్రజల సందర్శనార్థం ఉంచారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వివిధ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల బాధ్యులు, అధికారులు ప్రజలు భౌతిక కాయాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. భౌతిక కాయాన్ని చూసి కొందరు కన్నీటి పర్వతమయ్యారు. ఈ సందర్భంగా మచ్చా వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కసాని ఐలయ్య సంతాప సభలో కేంద్ర కమిటీ సభ్యులు బి వెంకట్, నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పాల్గొని మాట్లాడుతూ కాసాని కాదు కమ్యూనిస్టు ఐలయ్య అని, ఎర్ర జెండా ఉన్నంతకాలం ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచి ఉంటారని, చరిత్రలో నిలిచిపోయే నాయకులలో కొద్దిమందికే స్థానం లభిస్తుందని, అందులో కాసాని ఐలయ్య ఒకరని అన్నారు. ఆయన మరణం ఈ ప్రాంత ప్రజలకే కాదు పార్టీకి తీరని లోటని అన్నారు. 50 సంవత్సరాలలో అనేక ఉద్యమాలు చేశారని, ఈ కాలంలో నేటి యువతకి ఆదర్శ ప్రాయుడని అన్నారు. బతికున్నప్పుడు త్యాగం చేసిన చనిపోయిన కూడా తన పార్థివ దేహం ఏదో ఒక విధంగా ఉపయోగపడాలని మెడికల్ కళాశాలకు ఇవ్వటం కూడా అతి పెద్ద త్యాగమని అన్నారు. ఇటువంటి నాయకులు నేటి సమాజానికి చాలా అవసరం అని, నేటి రాజకీయ నాయకులు ఈయనను చూసి స్ఫూర్తి పొందాలని అన్నారు. రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ నేటి తరం నాయకులు వీరిని ఆదర్శంగా తీసుకోవాలని, ఇళ్ల స్థలం పోడు భూములపోరాటాలలో ఎనిమిది వేల ఎకరాలు భూమిని పేదలకు పంచారని అన్నారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం సాయిబాబా మాట్లాడుతూ నేటి తరంలో ఇలాంటి నాయకులు అరుదుగా కనిపిస్తారని, తన కోసం కాకుండా జీవితాంతం జనాల కోసం బతికిన ఒకే ఒక వ్యక్తి కాసాని అని అన్నారు. అనేక సమస్యలపై గుండె ధైర్యంతో పోరాడారని, తన మరణం కూడా జనాల కోసం పనిచేసే విధంగా ఉండాలని పరితపించిన వ్యక్తి ఆయనని అన్నారు. గొప్ప విప్లవకారుడని తన వ్యక్తిగత కుటుంబం కోసం ఏనాడు పనిచేయలేదని చుట్టూ ఉన్న ప్రజల కోసమే పనిచేశాడని అన్నారు. నిరంతరం ప్రజలలో ఉంటూ ప్రజా పోరాటాలు నిర్వహించాడని అన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా మాట్లాడుతూ ఈ ప్రాంతంలో పీడిత ప్రజల కొరకు ఎల్లప్పుడు జనం దగ్గరే ఉంటూ, వ్యవసాయ కార్మికులు, కూలి రేట్ల కోసం పోరాటాలు చేశారని, ధైర్యశాలి అని ప్రజల గుండెల్లో ఎప్పటికీ చిరస్మరణీయంగా ఉంటారు అన్నారు. అనంతరం ఆయన పార్థివ దేహాన్ని అంబులెన్స్ ద్వారా కొత్తగూడెం లోని మెడికల్ కళాశాలకు తరలించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, టిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు, నాయకులు వనమా రాఘవ, కాంగ్రెస్ నాయకులు కోనేరు చిన్ని, కంచర్ల చంద్రశేఖర్, టీపీసీసీ సభ్యులునాగ సీతారాములు, జేబీ శౌరి, సొసైటీ డైరెక్టర్ మండే వీర హనుమంతరావు, అన్నవరపు కనకయ్య, అన్నవరపు సత్యనారాయణ, ఏజే రమేష్, వీర్ల రమేష్, వామపక్ష నాయకులు, ప్రజా సంఘాల బాధ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/మణుగూరు:** సీపీఐ ఆధ్వర్యంలో ఘనంగా 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఆదివారం మణుగూరు లో గుమస్తా సంఘం, బొగ్గు ఆఫీస్‌ల ముందు సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య జాతీయ పతాకలను ఎగుర వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ప్రజల జీవితాలను ముందుగానే ఊహించి అన్ని వర్గాల ప్రజలు కు పెద్ద పీట వేసి స్వేచ్ఛ, సమానత్వం, హక్కులకోసం రాజ్యాంగం లో పొందుపరచారని, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్. అంబేద్కర్, రాజ్యంగ కన్వీనర్ డాక్టర్ బాబు రాజేంద్ర ప్రసాద్ లు వీరి కృషి మరువలేనిదని అన్నారు. రాజ్యాంగ ఫలాలు అందరికీ సక్రమంగా అమలు చేయాలని, వీటి కోసం అధికారులు కృషి చేయాలని కోరారు. అందరికీ గణంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పినపాక నియోజకవర్గ కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి, మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మి కుమారి, సీపీఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, జిల్లా సమితి సభ్యులు ఎస్‌కె. సర్వర్, ఏఐటీయూసీ మణుగూరు మండల అధ్యక్ష కార్యదర్శులు రాయల బిక్షం, గడ్డం వెంకటేశ్వర్లు, మహిళా సమైక్య ఉపాధ్యక్షురాలు సుజాత, ఎఐటియుసి కోశాధికారి కొత్తపల్లి సీతారాములు, పట్టణ సహాయ కార్యదర్శి చింతల దశరధం, ఆదెర్ల రాములు, ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షులు తోట రమేష్, జక్కుల రాజబాబు, లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, కార్యదర్శులు బాల సత్యనారాయణ, సురేందర్ రెడ్డి, వెంకన్న, తుపుడి శ్రీను, మిడిదోడ్ల నాగేశ్వరరావు, కోల్ ట్రాన్స్ పోర్ట్ నాయకులు మురళీ, గుమస్తా సంఘం అధ్యక్షుడు భీమరాజు కృష్ణ, రఘువరన్, నరసింహారావు, బొగ్గుముఠా అధ్యక్షులు శ్రీకాకుళం వీరామల్లు, కోశాధికారి లింగస్వామి, పార్టీ యూనియన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పథకాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండల పరిధిలోని తూర్పు లోకవరంలో ఆదివారం ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి ప్రారంభించారు. ఈ సందర్భంగా రేషన్ కార్డులు ఇందిరమ్మ గృహాలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రైతు భరోసా పథకాలను ప్రారంభించి వారికి అర్హత పత్రాలను అందించారు. ఆర్డీఓ రాజేంద్ర అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఎమ్మెల్యే రాగమయి మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలను పేద నిరుపేదలకు అందించి ఆదుకుంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్, మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజాదేవి, ఎంపీడీవో చంద్రశేఖర్, తహశీల్దార్ పులి సాంబశివుడు, పలు శాఖల అధికారులతో పాటు కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్‌రావు, భాగం ప్రభాకర్ రావు తదితరులు గ్రామ ప్రజలు, మండల కాంగ్రెస్ నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు ఈ సందర్భంగాప్రజలు ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికారు.

## ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/లక్ష్మీ దేవిపల్లి:** లక్ష్మీ దేవిపల్లి మండల కేంద్రంలో తహాశీల్దార్ కార్యాలయం నందు 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని లక్ష్మీ దేవిపల్లి తహాశీల్దార్ కెఆర్‌కెవి ప్రసాద్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజుగా గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించుకుంటామని అన్నారు. మన దేశం గొప్ప చరిత్రకు, ప్రజాస్వామ్య సూత్రాల నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శంకర్, శివకృష్ణ, సీనియర్ అసిస్టెంట్ ఆనంద్, కనకలక్ష్మి , ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగులకు ఉత్తమ సేవల ప్రశంసా పత్రాలు

**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండల పరిధిలోని పలు శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఉత్తమ సేవలకు గాను ప్రశంసా పత్రాలు గణతంత్ర దినోత్సవం సందర్భంగా లెక్టర్ ముజామిల్ ఖాన్ చేతుల మీదుగా అందుకున్నారు. కల్లూరు లోని ఆర్డిఓ రాజేంద్ర, డిటి వెంకటేశ్వరరావు, జూనియర్ అసిస్టెంట్ నాగమణి, బీసీ సంక్షేమ వసతి గృహాధికారి రవీందర్, ఎంపీడీవో కార్యాలయంలో పనిచేస్తున్న సూపరిండెంట్ శర్మ, సర్కిల్ నీటిపారుదల శాఖలో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ షమీద్దీన్, గురుకులంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఆర్ వరలక్ష్మి , వెంకటరమణలతోపాటు మరో 16 మంది విద్యార్థులు ఉత్తమ విద్యార్థులకు గాను ప్రశంస పత్రాలను అందుకున్నారు. కలెక్టర్ చే ఉత్తమ సేవ ప్రశంసా పత్రాలను అందుకోవడం పట్ల కల్లూరు మండల ప్రజలు, పలుశాఖలఅధికారులు,ప్రజాప్రతినిధులు హర్షిస్తూ ధన్యవాదములు తెలిపారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం, వరంగల్‌క్రాస్‌రోడ్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఏదులాపురం గ్రామం లోని ఎస్‌సీ కమ్యూనిటీహాల్, వరంగల్‌క్రాస్‌రోడ్ లోని బెతస్థస్వస్థప్రార్థన మందిరం, శ్రీరామ్‌నగర్ లోని రైజింగ్‌కిడ్స్ వద్ద ఏర్పాటు చేసిన జాతీయ జెండాలను సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ ఆవిష్కరించారు. అలాగే ఏదులాపుర పంచాయతీ కార్యాలయం, అక్కడి జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, వరంగల్‌క్రాస్‌రోడ్‌లోని ఏఐటీయూసీ ఆటో అడ్డా వద్ద నిర్వహించిన వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణతంత్ర దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను గురించి సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు చెరుకుపల్లి భాస్కర్, సిపిఐ నాయకులు శ్రీను, ఏర్పుల బ్రహ్మం, బద్దల మల్లయ్య, పొన్నెకంటి చక్రవర్తి, ఆరెంపుల సతీష్, ఏర్పుల బాలు, ఏపూరి పెద్దగోపి, యువజనసంఘం సభ్యులు మామిండ్ల శ్రీనాథ్‌రెడ్డి, గణపరపు ఉపేందర్, మామిడాల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా ఇమామ్‌వలీ

**ప్రజాపక్షం/బోనకల్:** మండలంలోని కలకోట గ్రామానికి చెందిన షేక్ ఇమామ్‌వలీ పంచాయతీ కార్యదర్శిగా 2024 విధినిర్వహణలో అంకిత భావంతో విధులు నిర్వర్తించినందుకు గానూ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకోని ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజ్మిమ్మిల్ ఖాన్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అదివారం అందుకున్నాడు. మధిర మండలంలోని నక్కలగరుబు గ్రామ పంచాయతీ కార్యదర్శిగా షేక్ ఇమామ్‌వలీ అంకితభావంతో అత్యుత్తమ సేవలు అందించాడు. తనను ప్రజాపాలన ప్రభుత్వం ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా ఎంపిక చేసినందుగానూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఇమామ్‌వలీకి ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా ఎంపికైనందుకుగానూ టిపిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్‌కుమార్, కాంగ్రెస్ మండలాధ్యక్షులు గాలి దుర్గారావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, మండల ప్రజాప్రతినిధులు, ప్రముఖులు అభినందించారు.



## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/చింతకాని :** 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు చింతకాని మండల వ్యాప్తంగా వాడవాడలా ఘనంగా నిర్వహించారు. తహాశీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ అనంతరాజు, మండలపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రామయ్య, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై నాగుల్‌మీరా, ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో డాక్టర్ ఆల్తాఫ్, చింతకాని , నాగులవంచ సహకారసంఘం కార్యాలయాల్లో అధ్యక్షులు కొండపల్లి శేఖర్‌రెడ్డి, నల్లమోతు శేషగిరిరావు, వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏవో మానస, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో పంచాయతీ కార్యదర్శులు, రైతువేదికల్లో ఏఈవోలు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయజెండా ఎగురవేశారు.గణతంత్ర దినోత్సవం సందర్భంగా నాగులవంచ ఆదర్శ విద్యాలయం, గ్లోబెల్ హైస్కూల్ తో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి.



## ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు

**ప్రజాపక్షం/అశ్వాపురం:** అశ్వాపురం మండల వ్యాప్తంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, ప్రభుత్వ, పలు పార్టీల ప్రైవేటు, పలు యూనియన్ నాయకులు వారి కార్యాలయాలలో ఘనంగా నిర్వహించారు. అశ్వాపురంలోని ఎమిలీ పబ్లిక్ స్కూల్‌లో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ ములకలపల్లి గోపినాథ్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవాన్ని భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజుగా జరుపుకుంటారని తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ జెండాకు అవమానం

**ప్రజాపక్షం/అశ్వాపురం:** అధికారుల నిర్లక్ష్యం చేత జాతీయ జెండాకు అవమానం జరిగింది. అధికారుల నిర్లక్ష్య ధోరణికి వారికి ఎటువంటి శిక్ష వేస్తారు. అని గ్రామ ప్రజలు అనుకుంటున్నారు. వివరాల్లోకి వెళితే అశ్వాపురం మండల నెల్లిపాక గ్రామ పంచాయితీలో పశు వైద్యశాలలో పశువైద్యాధికారిని ఫర్హీన్ జాతీయ జెండా తిరగలిగా ఎగురవేయడం జరిగింది. గౌరవ ప్రదమైన వృత్తిలో ఉండి సమయపాలన పాటించకుండా వారి నిర్లక్ష్య ధోరణికి కనీసం జెండాని ఎలా కట్టాలో తెలియకుండా పోయింది. దీనిపై అధికారులు స్పందించి వెంటనే జెండాని అవమానించిన తీరుకు ఆ ఉద్యోగులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు అధికారులను కోరుకుంటున్నారు.



## ఆరిఫా రోష్ని వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ

**ప్రజాపక్షం/అశ్వాపురం:**198687 స్నేహితులు వృద్ధులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా అశ్వాపురంలోని మంచిగంటి నగర్‌లో ఉన్న ఆరిఫా రోష్ని వృద్ధాశ్రమంలో వృద్ధులను పలకరించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకుని పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో స్నేహితులు దోసపాటి పిచ్చేశ్వరరావు, ఓరుగంటి రమేష్, కొర్లకుంట రాంబాబు, మల్లాది శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణకు పునరంకితమవుదాం : జమ్ముల



-సిపిఐ కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ

**ప్రజాపక్షం/ఖమ్మం :** ప్రజాస్వామ్య పరిరక్షణకు పునరంకితం కావాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం సిపిఐ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జమ్ముల జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ బిజెపి పాలనలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందన్నారు. రాజ్యాంగాన్ని సవరించాలని అవసరమైతే ప్రస్తుత రాజ్యాంగాన్ని లేకుండా చేయాలన్న భావనలో బిజెపి ఉందన్నారు. ఇప్పటికి బిజెపి రాజ్యాంగాన్ని తనకు అనుకూలంగా సవరించుకుంటూ పోతుందని లౌకికవాదం, మతసామరస్యానికి తిలోదకాలు ఇచ్చిందన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ నేతృత్వంలో రాజ్యాంగ పరిరక్షణోద్యమానికి సిద్ధం కావాలన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు ఎస్‌కె జానిమియా, కొండపర్తి గోవిందరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, మిడికంటి వెంకటరెడ్డి, రావి శివరామకృష్ణ, మేకల శ్రీనివాసరావు, గాదె లక్ష్మి నారాయణ, ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు నానబాల రామకృష్ణ, ఇటికాల రామకృష్ణ, ప్రజా సంఘాల నాయకులు యానాలి సాంబశివరెడ్డి, పగిడిపల్లి ఏసు, శంకరయ్య, రామ్మూర్తి, పోటు పూర్ణచందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను మోసగిస్తే పతనం తప్పదు

-రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి







**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** రైతులను మోసం చేస్తే పాలకులకు పతనం తప్పదని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్, కార్యదర్శి కొండపర్తి గోవిందరావు లు హెచ్చరించారు. రైతాంగ సమస్యల పరిష్కారంలో పాలకులు నాన్చివేత ధోరణిని అవలంభిస్తున్నారని ఆయన తెలిపారు. రఘునాథపాలెం మండల పరిధిలోని పంగిడి గ్రామంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం గ్రామశాఖ మహాసభ జామ్లా అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావు లుమాట్లాడుతూ రైతాంగం గిట్టుబాటు ధర లేక, దిగుబడులు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కేంద్రంలోని మోడీ సర్కార్ రైతులను విస్మరించి పాలన సాగిస్తుంటే రాష్ట్రంలోని రేవంత్‌రెడ్డి సర్కార్ రుణమాఫీ విషయంలో రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేకపోయిందన్నారు. ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి దానిని పూర్తిగా అమలు చేయడంలో వైఫల్యం చెందారన్నారు. కొంత మంది రైతులు రెండు లక్షలు పైన ఉన్న బకాయిలను చెల్లించి ఇప్పుడు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. రైతు రుణ విముక్తి చట్టాన్ని అమలు చేయాలన్నారు. అంతకు ముందు రైతు సంఘం పతాకాన్ని జామ్లా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి శాఖమూరి శ్రీనివాసరావు, రైతు సంఘం నాయకులు బానోత్ రవి, బాగం ప్రసాద్, లచ్చిరాం, అజ్మీర లక్ష్మణ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు. మహాసభలో రైతు సంఘం గ్రామశాఖ నూతన నాయకత్వాన్ని ఎన్నుకున్నారు.

# సత్తుపల్లిలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/ సత్తుపల్లి:** సత్తుపల్లి పట్టణంలో, మండలంలోని గ్రామాలలో గల ఆయా ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలల్లో ఆదివారం ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. పట్టణంలోని ఏసీపీ కార్యాలయంలో కల్లూరు ఏసిపి అనిశెట్టి రఘు జెండా ఆవిష్కరించి ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా పట్టణంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో సీఐ కిరణ్ కుమార్ ఆదేశంతో సీనియర్ హెడ్ కానిస్టేబుల్ జెండా ఆవిష్కరింపచేశారు. అదేవిధంగా మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ రవి, 100 అడుగుల జాతీయ జెండా వద్ద మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, తహాశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ యోగేశ్వర్, కోర్టు ప్రాంగణంలో సీనియర్ సివిల్ జడ్జ్, మండల పరిధిలోని గంగారంలో గల 15వ పటాలములో బెటాలియన్ కమాండెంట్ పిజె పిసి చటర్జీలు జెండా ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, ఐసిడిఎస్ కార్యాలయం అంగన్వాడి సెంటర్లలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** గణతంత్ర దినోత్సవ వేడుకలను రఘునాథపాలెం మండలంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా రఘునాథపాలెం మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు, గ్రామ పంచాయతీలు, సొసైటీ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాలయంలో లూథర్ విల్సన్, రఘునాథపాలెం పోలీస్ స్టేషన్‌లో సిఐ ఉస్మాన్ షరీఫ్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో అశోక్‌కుమార్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా మహానీయుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ సుధాకర్‌రెడ్డి, ఏపివో పద్మయ్య నాయుడు, సీనియర్ అసిస్టెంట్ రాజశేఖర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో...**

ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మార్కెట్ ఉన్నతశ్రేణి కార్యదర్శి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి జాతీయ జెండాను ఎగుర వేశారు. ఈ వేడుకల్లో ఏఎంసి ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు, వైస్ ఛైర్మన్ తల్లాడ రమేష్, డైరెక్టర్లు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల ప్రారంభం

**ప్రజాపక్షం/లక్ష్మీ దేవిపల్లి:** లక్ష్మీ దేవిపల్లి మండలం మైలారం ఉమ్మడి గ్రామపంచాయతీ నందు ఆదివారం సంక్షేమ పథకాల ప్రారంభోత్సవం జరిగింది. గణతంత్ర దినోత్సవం రోజు ప్రతిష్టాత్మక ఇందిరమ్మ ఇళ్ళు, కొత్త రేషన్‌కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నాలుగు సంక్షేమ పథకాలు ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రారంభించారు. సంక్షేమ పథకాల అమలును అట్టహాసంగా నిర్వహించేందుకు మండలానికి ఒక గ్రామం చొప్పున ఎంపిక చేసిన అధికారులు, ఆదివారం తొలిరోజు పథకాల లబ్దిదారులకు ఇళ్ళ పట్టాలు, కొత్త రేషన్‌కార్డులు, అన్నదాతలకు రైతుబంధు పెట్టుబడి సాయం, ఆత్మీయ భరోసా సాయం నమూనా పట్టాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం పిఏసిఎస్ డైరెక్టర్‌లు చంద్రగిరి శ్రీనివాసరావు, కంటెం సత్యనారాయణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, ఎంపిడివో చలపతిరావు, తహశీల్దార్ కెఆర్‌కెవి ప్రసాద్, ఏవో రాకేష్, ఆర్ఐ శివకృష్ణ, ఏఈవో పవన్, నవ్య, సిపిఐ జిల్లా సమితి సభ్యులు దీటి లక్ష్మీ పతి, దారా శ్రీను, కోడి లింగయ్య, జలీల్‌పాషా, జోగా రామయ్య, మాజీ సర్పంచ్‌లు, కారం జనార్ధన్, జోగా రాజబాబు, మాడెం రాంప్రసాద్, సర్వన్, మారినేని మాధవరావు, చిన్ని, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర వేడుకలు



**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామ పంచాయితీలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను అధికారులు ఘనంగా జరిపారు. ఈసందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ఐ రతీష్, తహసీల్ధార్ కార్యాలయంలో తహసీల్ధార్ శకుంతల, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీను, వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఏఈఓ వంశీ, ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంలో సునీల్‌కుమార్, విద్య శాఖ కార్యాలయంలో ఎంఈఓ శాంతరావు, ప్రాథమిక వైద్యశాలలో డాక్టర్ సంఘమిత్ర, పంచాయితీ కార్యాలయాలలో పంచాయితీ కార్యదర్శులు మహాత్మా గాంధీ విగ్రహం వద్ద గ్రామ పెద్దలు గౌరిశెట్టి నాగభూషణరావు, భగత్‌సింగ్ విగ్రహం వద్ద మాజీ వైస్ ఎంపీపీ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య, ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ దిమ్మ వద్ద ఆ పార్టీ అధ్యక్షులు పాయం రామ నరసయ్య, ఘనంగా జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటరెడ్డి, గ్రామ పెద్దలు గౌరిశెట్టి శ్రీనివాసరావు, అబ్బు నాగేశ్వరరావు, బూరుగడ్డ రాములు, నరెడ్ల వెంకన్న, సంక ప్రభాకర్, సిరినోముల వజ్రేశ్వరరావు, బుర్ర వెంకన్న, తులం ముత్తిలంగం, కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు వాసం శ్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/కల్లూరుః** కల్లూరు మండల పరిధిలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలలో, కార్యాలయాలలో మూడు రంగుల జెండా ను ఆవిష్కరించి మహానుభావుల చిత్రపటాలకు నివాళులు అర్పించారు. పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ హరిత, ఎస్సీ సంక్షేమ వసతి గృ హంలో అంజిబాబు, బీసీ వసతి గృహంలో రవీందర్, ఎస్టీ వసతి గృహంలో విజయనిర్మల, పంచాయతీ కార్యాలయంలో ఈవో నాగేశ్వరరావు, ఎంపీడీవో కార్యాలయంలో చంద్రశేఖర్, తహాశీల్దార్ కార్యాలయంలో పులి సాంబశివుడు, ఎంఈఓ కార్యాలయంలో నివేదిత, జూనియర్ కళాశాలలో శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ భాగం నీరజా దేవి, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఖాజా మొహిద్దీన్, ఎన్ ఎస్ పి సర్కిల్ కార్యాలయంలో ఎస్ ఈ, ఐ సి డి ఎస్ కార్యాలయంలో నిర్మల జ్యోతి ,గురుకుల కళాశాలలో కనకదుర్గ, విద్యుత్ శాఖ కార్యాలయాలలో వెంకట్, రామిరెడ్డి , ప్రభుత్వ వైద్యశాలలలో నవ్యకాంత్, రమేష్, తబస్సుమ్ , పంచాయతీ కార్యాలయాలలో కార్యదర్శులు ప్రత్యేక అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గణతంత్ర దినోత్సవ ప్రత్యేకతను పలువురు వక్తలు వివరించారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో క్రీడల్లో గెలుపొందిన విద్యార్థుల విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమాలలో పలు శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులుపాల్గొన్నారు.

# పైపులైన్ నిర్మాణాన్ని పరిశీలించిన మంత్రి తుమ్మల



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** మంచుకొండ ఎత్తిపోతల పథకానికి సంబంధించిన పైపులైన్ నిర్మాణ పనులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరిశీలించారు. ఆదివారం రఘునాథపాలెం మండల పరిధిలోని చింతగుర్తి గ్రామ సమీపంలో ఎత్తిపోతల పథకానికి సంబంధించిన పైపులైన్ నిర్మాణ పనులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కలెక్టర్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు మంత్రి పలు సూచనలు చేశారు. ఉగాది నాటికి ఎత్తి పోతల పథకాన్ని ప్రారంభించేందుకు అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. పైపులైన్ నిర్మాణానికి రైతులు సహకరించాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో సిపి సునీల్ దత్, మాజీ ఎంఎల్‌సి బాలసాని లక్ష్మి నారాయణ, ఎఎంసి ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు, ఏఎంసి డైరెక్టర్ తమ్మిని నాగేశ్వరరావు, సాధు రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బోనకల్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/బోనకల్ః** మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలతో పాటు, ప్రవేట్ సంస్థలు గణతంత్ర వేడుకలను ఘనంగా అదివారం నిర్వహించారు. తహసీల్ధార్ కార్యాలయంలో తహసీల్ధార్ అనిశెట్టి పున్నంచందర్, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ రురావత్ రమాదేవి, పోలిస్‌స్టేషన్‌లో ఎస్ఐ కడకండ్ల మధుబాబు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి వేముల స్రవంతి, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ నళినిలు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు గాలి దుర్గారావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, మాజీ జడ్పీటీసీ టిఆర్ఎస్ నాయకులు బానోత్ కొండ, కాంగ్రెస్ నాయకులు బిపి నాయక్, బిజెపి మండలాధ్యక్షురాలు తాళ్లూరి మౌనిక, టిడిపి మండల కన్వీనర్ సత్యనారాయణ, వైఎస్సార్ సిపి షేక్ మౌలాలీ, ఎంపిఓ వ్యాకరణ వెంకట సుబ్రమణ్యశాస్త్రి, ఆర్ఐ గుగులోత్ లక్ష్మణ్, రమాదేవి, ఏఓ పసునూరి వినయ్‌కుమార్, ఏపిఎం కట్టా సురేందర్‌బాబు, ఏపిఓ బసోజు కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగం పట్ల మోడీ వివక్ష





**ప్రజాపక్షం/ఖమ్మం :** రైతాంగం పట్ల మోడీ సర్కార్ కక్షపూరిత వైఖరిని అవలంభిస్తుందని, మిగిలిన రంగాలతో పోల్చినప్పుడు వివక్షతను ప్రదర్శిస్తుందని రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు బాగం హేమంతరావు తెలిపారు. కార్పొరేట్లకు వ్యవసాయ రంగాన్ని కట్టబెట్టే కుట్రలో భాగంగానే నూతన సాగు చట్టాలను తీసుకు వచ్చిందని ప్రజా వ్యతిరేకత తర్వాత వెనకడుగు వేసిన ప్రభుత్వం దొడ్డిదారిన అమలు చేసేందుకు పూనుకుంటుందన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఆదివారం రిపబ్లిక్ డేను పురస్కరించుకుని స్థానిక పెవిలియన్ మైదానం నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ సెంటర్‌లో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ అనేక దశాబ్దాలుగా రైతాంగం పోరాటాలు చేస్తున్న పట్టించుకోవడం లేదని స్వామినాథన్ నుంచి అనేక కమిషన్లు పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని సిఫారసు చేసిన ఏ ఒక్క సిఫారసును అమలు చేయడం లేదన్నారు. పెట్టుబడి ఆధారంగా మద్దతు ధర నిర్ణయించాలని ఆయన డిమాండ్ చేశారు. నూటికి 60 శాతం పైబడిన వ్యవసాయ రంగం ఇప్పుడు కూనరిల్లుతుందని ప్రభుత్వ వైఖరి వ్యవసాయ రంగాన్ని మరింత సంక్షోభంలోకి నెట్టేవిధంగా ఉందని ఆయన తెలిపారు. సాగు చట్టాల్లో భాగంగా నూతన వ్యవసాయ మార్కెట్ విధానాన్ని తీసుకు వస్తున్నారని దీని వల్ల వ్యవసాయ రంగం మరింత ఇబ్బంది పడే పరిస్థితి ఏర్పడిందని హేమంతరావు తెలిపారు. ప్రభుత్వ వైఖరి మారని పక్షంలో రైతాంగ ఆందోళన మరింత ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావు, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సిద్ధినేని కర్ణకుమార్, రైతు సంఘం నాయకులు మిడికంటి వెంకటరెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోటు కళావతి, పుచ్చకాయల సుధాకర్, రామ్మూర్తి, సిపిఎం నాయకులు రామిరెడ్డి, సిపిఐ(ఎంఎల్) నాయకులు మలీదు నాగేశ్వరరావు, ఎన్డి నాయకులు ప్రకాష్, వివిధ ప్రజా సంఘాల నాయకులు గాదె లక్ష్మి నారాయణ, తాటి నిర్మల, ఏలూరి భాస్కర్‌రావు, నానబాల రామకృష్ణ, పావులూరి మల్లికార్జున్, యానాలి సాంబశివరెడ్డి, శ్రావణ్, భాస్కర్ పాల్గొన్నారు.

# ఐక్య పోరాటాలతో ఇండ్ల స్థలాల సాధన

**-మంత్రులు, అంబేడ్కర్‌కు వినతి**
**-ఐక్యంగా కదిలిన జర్నలిస్టులు**



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఐక్య పోరాటాలతోనే ఇండ్ల స్థలాలను సాధించడం జరుగుతుందని పోరాటాలకు జర్నలిస్టులు సిద్ధం కావాలని జర్నలిస్టు సంఘాల నేతలు పిలుపునిచ్చారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని టియుడబ్ల్యూజె (ఐజెయు), టియుడబ్ల్యూజె (టిజెఎఫ్), టియుడబ్ల్యూజెఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు వినతి పత్రాలు అందజేశారు. అంతకు ముందు అంబేద్కర్ చౌరస్తాలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వం స్పందించాలని విజ్ఞప్తి చేస్తూ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యూనియన్ నేతలు మాట్లాడుతూ 23 ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించినప్పటికీ దానిని జర్నలిస్టులకు అందించడానికి ఎందుకు తాత్సర్యం చేస్తున్నారని ప్రశ్నించారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు రక రకాలకొర్రీలు పెడుతున్నారని నేతలు ఆరోపించారు. పోరాటాల ద్వారానే ఇండ్ల స్థలాల సాధన సాధ్యమవుతుందని నేతలు స్పష్టం చేశారు. వనం వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఐజెయు రాష్ట్ర కార్యదర్శి కె. నారాయణ, టిజెఎఫ్ అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు తదితరులు ప్రసంగించగా ఈ కార్యక్రమంలో యూనియన్ సీనియర్ నాయకులు మాటేటి వేణుగోపాల్, ఎన్.వెంకట్రావు, మైసా పాపారావు, బొల్లం శ్రీనివాసరావు, సాంబశివరావు, శివానంద, టిజెఎఫ్ జిల్లా కార్యదర్శి చిర్రా రవి, వివిధ సంఘాల నాయకులు మోహినుద్దీన్, భూపాల్, తాళ్లూరి మురళి, మహేందర్, నారాయణ, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## పథకాలు అందించడం నిరంతర ప్రక్రియ

**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి పథకాలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తుంబూ రు దయాకర్రెడ్డి పేర్కొన్నారు. మండలం లోని కొంగర గ్రామంలో నాలుగు పథకాల కు సంబంధించిన లబ్దిదారులకు పట్టాలు అందించారు. రైతు భరోసా 216 మందికి, ఆత్మీయ భరోసా 18 మందికి, రేషన్ కార్డులు26 మందికి, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు28 మందికి ఆదివారం లబ్దిదారులకు ప్రోసిడింగ్స్ అందించారు. ఈ కార్యక్రమంలోమార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, వెనికె జానకి రామయ్య, నాయకులు కొడాలి గోవిందరావు, బాలాజీ, భద్రయ్య, బొడ్డు బొందయ్య, నాగేశ్వరరావు, మామిడి వెంకన్న, కుక్కల హనుమంతరావు, రావెళ్ల కృష్ణారావు, అచ్చ య్య, పుల్లయ్య, కడియాల నరేష్, బెల్లం వాసు, బాగం మురళీ, లక్ష్మన్ నాయక్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అధికారులు పని చేయాలి

**-కలెక్టరేట్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించిన అదనపు కలెక్టర్ శ్రీజ**



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అధికారులు, ఉద్యోగులు కలిసి కట్టుగా పనిచేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా॥ పి. శ్రీజ తెలిపారు. ఆదివారం గణతంత్ర దినోత్సవ సందర్భంగా కలెక్టరేట్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా॥ పి. శ్రీజ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అధికారులంతా కలిసి కట్టుగా పనిచేయాలన్నారు. ఇటీవల వచ్చిన మున్నేరు వరదల సమయంలో అధికారులంతా అద్భుతంగా పని చేశారన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌వో రాజేశ్వరి, కలెక్టరేట్ ఏవో అరుణ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో...**



76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు, అధికారులకు, సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అంతకు ముందు క్యాంపు కార్యాలయంలోని మహాత్మ గాంధీ విగ్రహానికి కలెక్టర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## వాలీబాల్ విజేత వైఎంసిఏ ఖమ్మం



**ప్రజాపక్షం/ఖమ్మం :** యంగ్‌మెన్స్ క్రిస్టియన్ అసోసియేషన్ (వైఎంసిఏ) ఖమ్మం ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించిన ఇన్విటేషన్ వాలీబాల్ టోర్నమెంట్ విజేతగా వైఎంసిఏ జట్టు నిలిచింది. రెండు రోజుల పాటు హార్వెస్ట్ పాఠశాల క్రీడా ప్రాంగణంలో జరిగిన ఈ పోటీలకు ఫైనల్‌కు బొజ్జాయిగూడెం వైఎంసిఏ జట్టు చేరుకున్నాయి. ఫైనల్‌లో రెండు, ఒకటి తేడాతో వైఎంసిఏ విజేతగా నిలిచింది. బహుమతి ప్రధానోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన నగర పాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. తనకు ఇష్టమైన వాలీబాల్ పోటీలను ఏర్పాటు చేసిన వైఎంసిఏ సంస్థను అగస్త్య అభినందించారు. నేటి యువతలో క్రీడల పట్ల ఆసక్తి పెరిగేవిధంగా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మొదటి బహుమతి రూ. 20వేలు, ద్వితీయ బహుమతి రూ. 12వేలు బొజ్జాయిగూడెం జట్టుకు, తృతీయ బహుమతి కొత్తగూడెం జట్టుకు రూ.7వేలు, నాల్గవ బహుమతి వైఎంసిఏ కొత్తగూడెం జట్టు రూ.5 వేలు గెలుచుకున్నాయి. బహుమతి ప్రధానోత్సవానికి ముఖ్య అతిథులుగా ఎస్‌బి ఏసిపి యు. సాంబరాజు, హార్వెస్ట్ విద్యా సంస్థల అధినేత పి. రవిమారుత్, ఎన్ఆర్ఐ గెరా కార్తీక్ హాజరు కాగా ఈ కార్యక్రమంలో వైఎంసిఏ ఖమ్మం అధ్యక్షులు కార్పొరేటర్ బిజి క్లెమెంట్, వైఎంసిఏ ప్రధాన కార్యదర్శి సుధాకర్, శేఖర్, రాజశేఖర్, సత్యానందం, గౌతమిశిల్ప తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** మండలంలోని వివిధ గ్రామాలలో ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలలో, కార్యాలయాలలో ఆయా శాఖల అధికారులు జెండాను ఎగురవేశారు. చెరువు మాధారంలో, రాజేశ్వరపురం సోసైటీ కార్యాలయం లో చైర్మన్ బాలాజీ, అడపాల రవీందర్ లు జెండాను ఎగురవేశారు. విద్యార్థులు జాతీయ నాయకులు వేషదారణలతో ఆలరింపచేశారు. భైరవునిపల్లి గ్రామం లోని హైస్కూలు లో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు ఆటలు పోటీలు నిర్వహించగా గెలుపొందిన వారికి రేపాల చలపతిరావు జ్ఞాపకార్థంగా వారి కుమారుడు జయరామారావు బహుమతులను అందించారు. ఈ సందర్భంగా కనకబండి సీతారాములు, నూక బాబు, వీరగోపి తదితరులు పాల్గొన్నారు. మోటాపురం లో జరిగిన గణతంత్ర వేడుకల సందర్భంగా గ్రామానికి చెందిన పెద్దలు రావెళ్ల కృష్ణారావు, బెల్లం వాసు, బాగం మురళీ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. ఎంపీడీఓ యర్రయ్య, తహశీల్దార్ మానిక్రావ్, లు ఆయా కార్యాలయాలలో కార్యక్రమం ను నిర్వహించారు. గురుకులంలో విద్యార్థినుల సాంస్కృతిక కళా ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం :** 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం తిరుమలాయపాలెం మండలంలోని పలు ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ ఎస్.కె సిలార్ సాహెబ్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ పి.వి రామకృష్ణ, పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ కూచిపూడి జగదీష్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏఓ నారెడ్డి సీతారాం రెడ్డి, ఐకేపీలో ఏపియం కొట్టే వెంకటేశ్వర్లు పశు వైద్య శాలలో వైద్యాధికారి కె.అనూష, కేజీబివిలో ప్రత్యేక అధికారి కె.రమా కుమారి, స్థానిక పంచాయతి కార్యాలయంలో కార్యదర్శి సుజాత పాటుగా ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో ఆయా బాధ్యులు, సంక్షేమ వసతి గృహాల్లో వార్డెన్లు,పంచాయతి కార్యాలయాల్లో కార్యదర్శులు, జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ నరసింహారావు, ఎంపీఓ సూర్యనారాయణ, సీనియర్ అసిస్టెంట్ మీరా, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఆర్ఐ వీరయ్య, రెవిన్యూ సిబ్బంది, ఐకెపి సీసీలు, బండ్ల నాగేశ్వరావు, రవి, బెల్లం అనిత, రేణుక, వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

**మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎగరని జాతీయ జెండా...**



దేశమంతా గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మువ్వన్నెల జెండా రెపరెపలాడుతుంటే తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని ఎంఆర్‌సి (మండల వనరుల కేంద్రం)లో జాతీయ జెండాను ఎగరవేయకుండా విద్యాశాఖ అధికారి నిర్లక్ష్యంగా ఉన్నారు. మండల ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా వ్యవస్థను గాడిన పెట్టి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచి విద్యాబుద్ధులతో విద్యార్థులను భావిభారత పౌరులుగా పెట్టవలసిన విద్యాశాఖ అధికారి మండల కేంద్రంలో ఉన్న మండల వనరుల కేంద్రంలో జాతీయ జెండాను ఎగరవేయకుండా అవమానపరిచారు గత కొన్ని సంవత్సరాలుగా విద్యాశాఖ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురువయ్యకపోవటం శోచనీయం ప్రస్తుతం ఉన్న మండల విద్యాశాఖ అధికారి ఇంచార్జిగా కొనసాగుతున్నారు. గణతంత్ర దినోత్సవం వేడుకల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో జెండా ఎగురవేయాలల్సింది పోయి సంబంధిత అధికారులు సొంత పనుల్లో నిమగ్నమవ్వడంతోనే జెండాను ఎగుర వేయలేదని జాతీయ వాదులు ఆగ్రహిస్తున్నారు. జెండా ఎగురని విషయం పై జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.